నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# రాజన్న సిరిసిల్ల

ఆదివారం 12 నవంబర్ 2023
SUNDAY, NOVEMBER 12, 2023

RAJANNA SIRCILLA

పేజీలు : 12
PAGES


## పథకాలే అభివృద్ధికి నిదర్శనం



- ప్రగతిని చూసి కేటీఆర్‌కు పట్టంకడుదాం
- నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు

.. 12లో

గంభీరావుపేట: నాగంపేటలో కేటీఆర్‌కు మద్దతుగా ఓటు అభ్యర్థిస్తున్న నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, నాయకులు



మేడిపల్లి : ప్రచారంలో భాగంగా మాట్లాడుతున్న వేములవాడ బీఆర్‌ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు

## కాంగ్రెస్, బీజేపీవి ఝూటా మాటలు

- నోరు తెరిస్తే అన్నీ అబద్ధాలే • నమ్మితే మోసపోతరు
- బీఆర్‌ఎస్‌తోనే సంక్షేమం • ఆశీర్వదించండి. అభివృద్ధి చేస్తా
- వరదకాలువపై ఎత్తిపోతలతో మేడిపల్లి, భీమారం మండలాలను సస్యశ్యామలం చేస్తాం
- పెండింగ్‌లో ఉన్న లింక్ రోడ్లు పూర్తి చేస్తా
- వేములవాడ బీఆర్‌ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు
- మేడిపల్లి, భీమారం మండలాల్లో ప్రచారం

.. 12లో

..మధ్యపేజీలో

## తండ్రుల గెలుపు కోసం తనయులు

### ప్రచారంలో హోరెత్తిస్తున్న అభ్యర్థుల కొడుకులు, కూతుళ్లు



చందుర్తిలో ప్రచారం చేస్తున్న చల్మెడ కూతురు నిహారికకు బొట్టు పెడుతున్న మహిళ

- యువత, ప్రజలను ఆకట్టుకునేలా క్యాంపెయిన్
- ఇంటింటికీ వెళ్లి ఆత్మీయంగా పలుకరింపులు
- అభివృద్ధిని వివరిస్తూ ఓట్ల అభ్యర్థన • అభ్యర్థులను దీవించాలని విజ్ఞప్తి



చొప్పదండి: ఆర్నకొండలో గొర్రెపిల్లను ఎత్తుకొని ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె తనయుడు దీక్షిత్



కథలాపూర్ : పెగ్గర్లలో తండ్రి చల్మెడ లక్ష్మీనరసింహారావును గెలిపించాలని వృద్ధుడిని ఓటు అభ్యర్థిస్తున్న నివేదిత

అసెంబ్లీ ఎన్నికల్లో తండ్రుల గెలుపు భారాన్ని తనయులు భుజాన వేసుకున్నారు. వేములవాడలో ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు కూతుర్లు నిహారిక, నివేదిత, చొప్పదండిలో ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్ తనయుడు దీక్షిత్ రంగంలోకి దిగారు. నిత్యం నియోజకవర్గాల్లో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. పొద్దున లేచిన దగ్గరి నుంచి రాత్రి వరకు ఊళ్లను చుట్టేస్తున్నారు. ముఖ్యంగా యువత ఓట్లను ఆకర్షించడమే లక్ష్యంగా దూసుకెళ్తున్నారు. వృద్ధులు, మహిళలను ఆత్మీయంగా పలుకరిస్తూ ముందుకు సాగుతున్నారు. సమస్యలు పరిష్కరిస్తామని అభ్యర్థుల తరపున హామీలిస్తూ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. కారు గుర్తుకు ఓటేసి, తమ తండ్రులను దీవించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

- రాజన్న సిరిసిల్ల, నవంబర్ 11 (నమస్తే తెలంగాణ)




సిరిసిల్ల టౌన్: జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్

## కాంగ్రెస్‌కు ఓటేస్తే రాష్ట్రం ఆగమే

### కేసీఆర్ చేతుల్లో ఉంటేనే తెలంగాణ భద్రం

.. 3లో

- ఆయన పాలనలోనే మరింత అభివృద్ధి
- అందుకే ప్రజలంతా బీఆర్‌ఎస్‌ను కోరుకుంటున్నరు
- మూడోసారి సీఎంగా కేసీఆర్‌ను చేసుకుంటరు
- వంద స్థానాల్లో బీఆర్‌ఎస్సే గెలుస్తుంది
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్

'ప్రజలకు కాంగ్రెస్ చేసిందేమీలేదు.. ఆ పార్టీకి అధికారం ఇస్తే రాష్ట్రం ఆగం అవుతుంది.. కుక్కలుచింపిన విస్తరిలా తయారవుతుంది.. రాష్ట్రం అభివృద్ధి చెందుతున్న సమయంలో సరైన నాయకుడికి అధికారం ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది.. కేసీఆర్ చేతుల్లో ఉంటేనే తెలంగాణ భద్రంగా ఉంటుందని ప్రజలు భావిస్తున్నారు. మరోసారి బీఆర్‌ఎస్ ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారు' అని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ స్పష్టం చేశారు. శనివారం ఆయన జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత మూడోసారి జరుగుతున్న ఈ ఎన్నికలు చాలా ముఖ్యమని, ప్రజలు ఆలోచించి పనిచేసే వాళ్లకే ఓటేయాలని కోరారు.

- సిరిసిల్ల టౌన్, నవంబర్ 11

## నేను ఎప్పటికీ మీ బిడ్డనే..

- రూ.100కోట్లతో ఉమ్మడి మానాలను అభివృద్ధి చేసిన
- తండాలను జీపీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌దే
- బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం
- బాల్కొండ బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి వేములప్రశాంత్‌రెడ్డి
- మానాలతోపాటు గిరిజన గ్రామాల్లో ఎన్నికల ప్రచారం

.. 12లో




రుద్రంగి: మానాల రోడ్‌షోలో మాట్లాడుతున్న బాల్కొండ బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

## సంక్షేమ పథకాలపై చర్చ పెట్టండి

### ఇంటింటికీ వెళ్లి ఓటు అడగండి

..12లో

- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్
- వేములవాడ, వేములవాడ రూరల్, చందుర్తి, రుద్రంగి మండలాల బూత్ కమిటీలతో సమావేశం